సిగరెట్ పీకలు వేయొద్దన్నందుకు
కానిస్టేబుల్ పై దాడి

వెంగళరావునగర్, జూలై 29 : కాల్చిన సిగరెట్ పీకలు తమ ఇంటి ముందు పడేయద్దన్నందుకు ముగ్గురు బ్యాచిలర్స్ కానిస్టేబుల్‌పై దాడి చేసిన ఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని సిద్ధార్థనగర్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం..సిద్ధార్థనగర్‌లోని ప్రశాంత్ అపార్ట్‌మెంట్ లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో కానిస్టేబుల్ సాగర్ తన తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నారు. తల్లిదండ్రులు హైమ,సమ్మయ్య అదే అపార్ట్‌మెంట్ లో వాచ్‌మెన్లుగా పని చేస్తుంటారు. పక్కన ఉన్న అపార్ట్‌మెంట్‌లోని రెండో ఫ్లోర్‌లో ముగ్గురు బ్యాచిలర్స్ ఉంటున్నారు. వారు రోజు మద్యం తాగి కాల్చిన సిగరెట్ పీకల్ని గ్రౌండ్ ఫ్లోర్‌లో నివాసం ఉండే కానిస్టేబుల్ ఇంటి బాల్కనీలో విసిరి పడేస్తున్నారు. సిగరేట్లు కాల్చి తమ ఇంటి ముందు పడేయవద్దని ఎన్నోమార్లు చెప్పినా వారు వినిపించుకోలేదు. దీంతో కానిస్టేబుల్ తల్లి హైమ పక్క భవనం వాచ్‌మెన్ దస్తయ్యకు ఫిర్యాదు చేసింది. ఆ విషయం తెలుసుకున్న ముగ్గురు బ్యాచిలర్స్ హైమను అసభ్య పదజాలంతో దూషించారు. తనకు జరిగిన అవమానంపై డ్యూటీ నుంచి ఇంటికి తిరిగొచ్చిన కానిస్టేబుల్ సాగర్ కు చెప్పుకుని బోరున విలపించింది. తన తల్లిని ఎందుకు దూషించారంటూ ఆ బ్యాచిలర్స్ వద్దకు వెళ్లి కానిస్టేబుల్ సాగర్ ప్రశ్నించాడు. కోపోద్రిక్తులైన ముగ్గురు యువకులు కానిస్టేబుల్ పై దాడి చేశారు. కానిస్టేబుల్ చొక్కా చించేసి కొట్టి గాయపర్చారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌పై పడ్డ చిన్నారులు.. గాయాలు

సుల్తాన్‌బజార్, జూలై 29: వేప చెట్టు ఎక్కే క్రమంలోట్రాన్స్‌ఫార్మర్‌పై పడిన ఇద్దరు చిన్నారులకు తీవ్రగాయాలైన సంఘటన సోమవారం బేగంబజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీభవన్ వెనుక భాగంలో ఉన్న పటేల్‌నగర్ బస్తీకి చెందిన మహ్మద్ సాబేర్ కుమారుడు రహమాన్, షేక్‌పాషా కుమారుడు జాహెద్ పటేల్‌నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న వేప చెట్టు ఎక్కే క్రమంలో పక్కనే గోడను ఎక్కుతున్న సమయంలో గోడను ఆనుకొని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌పై పడ్డారు. షార్ట్ సర్క్యూట్‌కు గురైన చిన్నారులు తీవ్ర గాయాల పాలయ్యారు. గమనించిన స్థానికులు చిన్నారులను వైద్య చికిత్సల నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చెట్టును ఢీ కొట్టిన కారు.. ఒకరి మృతి

శామీర్‌పేట్, జూలై 29 : దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా కారు చెట్టును ఢీకొట్టగా ఒకరు మృతి చెందగా పలువురికి గాయాలైన సంఘటన శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రామచంద్రాపురానికి చెందిన రాజేశ్వర్‌రావు తన కుటుంబ సభ్యులతో కలసి కొమరవెల్లి దేవాలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా తుర్కపల్లి గ్రామ పరిధిలోని అచాయిపల్లి చెక్ పోస్టు సమీపంలో కారు రోడ్డుకు ఎడమ వైపున ఉన్న చెట్టును ఢీకొట్టింది. కారు నడుపుతున్న రాజేశ్వర్‌రావుతో పాటు భార్య విజయలక్ష్మి, కొడుకు ప్రవీణ్, కూతురు ప్రవళిక, అల్లుడు ప్రవీణ్‌లకు బలమైన గాయాలు కావడంతో దవాఖానకు తరలించగా రాజేశ్వర్‌రావు మృతి చెందారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సైకిల్ పెట్రోలింగ్ ప్రారంభం

విజిబుల్ పోలీసింగ్‌ను పెంచుతూ సత్వర సేవలు అందిస్తాం

రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, జూలై 29 (నమస్తే తెలంగాణ): ప్రజలకు సత్వర సేవలు అందించడమే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తూ కొత్తగా సైకిల్ పెట్రోలింగ్‌ను ప్రారంభించామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. పోలీస్‌స్టేషన్ల పరిధిలో బ్లూకోల్ట్స్, పెట్రోకార్‌తో పాటు కొత్తగా సైకిల్ పెట్రోలింగ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు ఒక్కో పోలీస్‌స్టేషన్‌కు 3 నుంచి 5 సైకిళ్లను పంపిణీ చేయడంతో సోమవారం నుంచి సిబ్బంది సైకిల్ పెట్రోలింగ్ మొదలు పెట్టారని వెల్లడించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో స్థానిక ఠాణా సిబ్బంది ఆయా ప్రాంతాల్లో సైకిళ్ల ద్వారా పెట్రోలింగ్ చేస్తూ విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు పోలీసుల సేవలను మరింత చేరువ చేయడంలో భాగంగా పెట్రోలింగ్‌ను ముమ్మరంగా నిర్వహిస్తున్నామన్నారు. క్షేత్ర స్థాయి విధి నిర్వహణలో మహిళా సిబ్బంది పాత్రను పెంచుతూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నామని, దాంతో ఉత్సాహంగా బ్లూకోల్ట్స్, పెట్రో కార్, సైకిల్ పెట్రోలింగ్ విధుల్లో వారు భాగస్వాములవుతున్నారని సీపీ అభినందించారు. మహిళలకు రక్షణగా షీ టీమ్స్ పనిచేస్తున్నాయని, చిన్నారులు, వృద్ధులపై నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. డయల్ 100, 112కు ద్వారా వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తున్నామని తెలిపారు.

కీసర: కీసర మండల కేంద్రంలోని సంతలో సీఐ వెంకటయ్య, ఎస్ఐ వెంకటేశ్ సిబ్బందితో కలిసి సైకిల్‌పై పెట్రోలింగ్ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ దొంగ తనాలను అరికట్టడానికి సైకిల్‌పై సంతను సందర్శించామన్నారు.

జల్సాలకు అలవాటు పడి చోరీలు

కాచిగూడ, జూలై 29: జల్సాలకు అలవాటు పడి, చెడు వ్యసనాలకు బానిసై తాళం వేసిన ఇండ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న యువకుడిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్,ఎస్సై నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం... గోల్నాక వెంకటేశ్వరనగర్ ప్రాంతానికి చెందిన మధుసూదనాచారి కుమారుడు వడ్లూరి ఆకాశ్ డెకరేషన్ వర్క్ చేస్తాడు. వెంకటేశ్వరనగర్ ప్రాంతానికి చెందిన అక్షయ్ మేకలను అమ్ముకొని శనివారం రాత్రి ఇంట్లో రూ.60 వేలు దాచిపెట్టాడు. ఆకాశ్ ఇంట్లోని నగదును తీసుకుని పారిపోయాడు. అక్షయ్ ఫిర్యాదు మేరకు ఆకాశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ,జూలై 29: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(45)ఆదివారం రాత్రి ఫలక్‌నామా-ఉందానగర్ రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా ఎదురుగా వచ్చిన రైలు ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారులను బంగ్లాదేశ్‌కు పంపుతున్న జువైనల్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మిర్జా అలీబేగ్, సూపరింటెండెంట్ నాగేశ్వరరావు

స్వదేశానికి బంగ్లాదేశ్ చిన్నారులు

సైదాబాద్, జూలై 29 : సైదాబాద్ బాలుర సదనం (జువైనల్)లో ఉన్న ఐదుగురు చిన్నారులను సోమవారం తెలంగాణ బాలుర సదనం అధికారులు బంగ్లాదేశ్‌కు అప్పగించారు. గత జనవరి 27వ తేదీన బంగ్లాదేశ్‌కు చెందిన ఐదుగురు చిన్నారులను ఖమ్మం పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. వారిని ప్రశ్నించగా తాము జీవనోపాధి కోసం వచ్చామని తెలుపడంతో వారిని ఓ స్వచ్ఛంద సేవ సంస్థకు అప్పగించారు. విచారణ చేపట్టిన జిల్లా బాలుర సంరక్షణ మండలి అధికారులు చిన్నారులను సైదాబాద్‌లోని బాలుర సదనం (జువైనల్)కు తరలించారు. చిన్నారులను బంగ్లాదేశ్‌కు పంపాలని రాష్ట్ర సెక్రటరీ కరుణ వాకటి, కాంతి వెస్లీ నిర్ణయించటంతో సోమవారం రెడ్ రోప్ క్రిస్టోలేట్ స్వచ్ఛంద సేవ సంస్థ సహకారంతో వారిని స్వదేశానికి పంపారు. ఐదు నెలల అనంతరం చిన్నారులను పంపించామని జువైనల్ డిపార్టుమెంట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మిర్జా అలీబేగ్, బాలుర సదనం సూపరింటెండెంట్ నాగమల్ల నాగేశ్వరరావు తెలిపారు.

నీటిగుంతలో పడి బాలుడి మృతి

జగద్గిరిగుట్ట, జూలై 29: క్వారీ నీటిగుంతలో పడి బాలుడు మృతి చెందిన ఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. గాజులరామారం డివిజన్ కైసర్‌నగర్‌లో సల్మాన్ భార్యతో కలిసి నివాసముంటున్నాడు. ముగ్గురు సంతానం కాగా చిన్న కుమారుడు అర్మాన్(9) స్థానిక మదరసా స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతున్నాడు. సోమవారం సాయంత్రం కొందరు పిల్లలతో కలసి బస్తీ సమీపంలో ఉన్న క్వారీ నీటి గుంతలో స్నానానికి వెళ్లాడు. నీటిలో దిగిన అర్మాన్ ప్రమాద వశాత్తు మునిగిపోయాడు. మిగతా పిల్లలు బస్తీ వాసులకు సమాచారం ఇచ్చారు. స్థానికుల సహాయంతో బయటకు తీయగా అప్పటికే చనిపోయాడు. ఎస్ఐ రంజిత్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించి మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-325893

WATER PROOFING

★ Sree Water Proofing: బిల్డింగ్, శ్లాబ్, న్యూ బాత్‌రూమ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంపు, క్రాక్ ఫిల్లింగ్, కెమికల్ కోటింగ్ ఎనీ లీకేజ్ బ్రాండెడ్ కెమికల్స్‌తో చేయబడును. 8497946475. NT-326046

CHITS

★ కపిల్ చిట్స్ (Since 44 Years)లో 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-326042

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

OLD AGE HOME

★ త్రినేత్ర హోంకేర్: వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను, వంట/ఇంటి పని 24 గంటలు చూసుకోవడానికి మీ ఇంటివద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. Ph: 7396857799 / 7396753377. NT-325772

PLOT FOR SALE

★ వరంగల్ నేషనల్ హైవే ఫేసింగ్ 121 Sq.yds. జస్ట్ 11 లాక్స్ మాత్రమే, నియర్ యాదాద్రి ఆలేర్ మున్సిపాలిటీ, రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. మోర్ డీటెయిల్స్: 6304274859. NT-339533

★ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

★ అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

★ Premium Residential Villa Plots for Sale Sadashivpet, Bhongiri, Meerkhanpet, Nandi Wanaparty. Call for more Details: 9553147826. NT-325756

PLOT FOR SALE

★ క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

★ కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

LAND FOR SALE

★ మన తెలంగాణలో రెండవ హైదరాబాద్‌గా డెవలప్ అవుతున్న వరంగల్ దగ్గరలో కేవలం 15 లక్షలకే 1/2 ఎకరం భూమి ఎర్రచందనం, శ్రీగంధం మొక్కలతో ఇవ్వబడును. Ph: 9177619716. NT-327680

HOUSES AND FLATS

★ Independent House for Sale at Banjara Hills, Gated Come. Flat for Sale and Rent at Banjara Hills. 9000755155. NT-326284

WANTED

jobs Apply Now!

★ ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో వర్క్ చేయుటకు టెలికాలర్స్ & అడ్వర్‌టైజింగ్ మేనేజర్స్ కావలెను. Age: 18-35 సం॥, Qly: డిగ్రీ. ఫిక్స్ శాలరీ + INCV. సంప్ర: 8179721155. NT-326248

★ ప్రముఖ ఆఫీస్‌లో టెలికాలర్స్ కావలెను. Location: దిల్‌సుఖ్‌నగర్, జీ: 10K to 15K, Profile: Tele Sales Timings: 10 to 6. Ph: 9553583379, 9063223394. NT-326049

★ Rs. 10,000/- PM శాలరీ, వాచ్‌మ్యాన్ Cum సూపర్‌వైజర్ @ ఆమన్‌గల్ ఫంక్షన్‌హాల్ కొరకు కావలెను (Hyd. నుండి 60 కి.మీ.). ఇంటర్, 50 సం॥లోపు & రూమ్ వసతి. Ph: 9441015605. NT-332553

★ డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-075

CHANGE OF NAME

★ I, GULSHAN BARDE, W/o. Munir Barde, R/o. Flat No. 106, Daredias Landmark, Daredia Road, Kompally, Hyderabad-500 100, have Changed My Name to GULSHAN MUNIR BARDE for all purposes. NT-11559

★ I, NAZEEMA BEGUM, W/o. Mir Ibrahim Ali Khaleel, R/o. Samatha Colony, Tolichowlki, Hyderabad have Changed My Name to NAZIMA BEGUM for all purposes. NT-4888

CHANGE OF NAME

★ I, RAJAGOPALAN SEKAR, R/o. Turquoise H 606 Pbel City, Near TSPA Junction, Hyderabad, Peerancheruvu, Rajendranagar, K.V. Rangareddy, Telangana-500 086 have Changed My Minor Daughter's Name from AASHIRYA RAJAGOPALAN to AASHIRYA RAJ. NT-36678

★ I, BONAGIRI SHOBA RANI, W/o. Bonagiri Venkataiah, R/o. H.No. 5-2-396/BC/31, Bhavani Enclave, Sahebnagar Kalan, Hyd.,Rangareddy-70 hereby inform that My actual & correct Name as per Aadhar and PAN Card & Bank Records is BONAGIRI SHOBA RANI and as per Passport My Name entered as BONAGIRI SOBHA RANI, both Names belong to me. NT-332556

★ I, BHAVANAM PREMKUMAR REDDY, S/o. Bhavanam Madhusudhan Reddy (New Name), previously called BHAVANAM PREMKUMAR, S/o. Madhusudan Reddy (Old Name), R/o. H.No. 7-131/1/F-101/A/1, Prathista Homes, SLR Colony, SRL Colony, Manneguda, Rachakonda Ranga Dist-501 510, have Changed My Name as BHAVANAM PREM KUMAR REDDY, S/o. Bhavanam Madhu Sudhan Reddy. NT-332557

★ I, ARCHANA DAS, W/o. Sanatan Das, Age about 28 Years, Occ: Housewife, R/o. H.No. 8-7-4, Raju Colony, Near Trinity Talent School, Balanagar, Medchal-Malkajgiri District, Hyderabad-500 042 has Changed the Name of My Minor Son ROBOT DAS who was Born on 12-09-2016, Hyderabad, as ROHITH DAS for all future purposes. NT-331212

★ I, REDDY TAILANGI MALA, W/o. Rajasekhar Reddy Gundlapalli, D/o. Bairagi Reddy, Aged 45 Years, Occ: Private Employee, R/o. Flat No. 104, Pratyusha Mansion, Block-D, Sector-1, Alkapoor Township, Neknampur, Rangareddy District, Telangana State-500 075, have Changed My Name to "MALA REDDY TONANGI" for all future purposes. NT-331212

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మీ "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34 Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

బడ్జెట్‌లో గొల్ల కురుమలకు తీవ్ర అన్యాయం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పోచబోయిన శ్రీహరియాదవ్

రవీంద్రభారతి, జూలై 29 : ప్రస్తుత బడ్జెట్‌లో యాదవులు, కురుమల సంక్షేమానికి, వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన నిధులు శూన్యమని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోచబోయిన శ్రీహరియాదవ్ అన్నారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్, ఉపాధ్యక్షుడు గుండబోయిన అయోధ్యయాదవ్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి గొర్రె కాపరుల సంక్షేమానికి రూ. 10వేల కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు అయినా గొర్రె కాపరుల ప్రత్యేక బడ్జెట్ ఊసేలేదన్నారు. గత ప్రభుత్వం హయాంలో గొల్ల కురుమల కోసం అమలుపరిచిన పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండిచేయి చూపించిందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రె కాపరులకు అందాల్సిన రూ. 3.62 లక్షల నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకుండా మోసం చేసిందని వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నేటి నుంచి యాదవ కురుమలను చైతన్యం చేసేందుకు మందబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవరాజుయాదవ్, పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, నాగరాజుయాదవ్, సమ్మయ్యయాదవ్, అట్ల సాగర్‌యాదవ్, దేశబోయిన సూర్యనారాయణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సుదూర మార్గాలకు ఆర్టీసీ బస్సులు!

- గ్రేటర్‌లో సుదూర ప్రాంతాలకు సేవలందేలా ప్రణాళికలు
- ఇప్పటికే ఐదు మార్గాలకు బస్సులు
- తాజాగా మెహిదీపట్నం టూ కందవాడకు బస్సు
- మరో నాలుగు మార్గాల్లో బస్సు సేవలపై పరిశీలన
- గ్రేటర్‌లో ఆర్టీసీ అధికారుల అధ్యయనం

సిటీబ్యూరో, జూలై 29(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మహా నగరం ఓ విశ్వ నగరంగా ఆవిష్కరించింది. ఇక్కడ భిన్న వర్గాల ప్రజలు ఆవాసం పొందుతుండటంతో నగరం రోజు రోజుకూ పెద్ద ఎత్తున విస్తరిస్తోంది. అయితే, పబ్లిక్ రవాణాకు సంబంధించి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నట్టు తెలుస్తున్నది. నగర శివారు ప్రాంతాల్లో ఉండే విద్యార్థులు, ప్రజలకు నగరంలోని గమ్యస్థానాలకు చేరుకోవడానికి తీవ్ర సమస్యగా మారుతోంది. ప్రధానంగా విద్యా సంస్థలు, ఆసుపత్రులు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కనీసం మూడు, నాలుగు బస్సులైనా మారాల్సిన దుస్థితి. ఈ పరిస్థితుల్లో నగర శివారు ప్రాంతాల నుంచి నేరుగా రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాలకు ఆర్టీసీ అధికారులు బస్సులను ప్రవేశపెడుతున్నారు. ఇప్పటికే ఐదు రూట్లల్లో బస్సులను ప్రవేశపెట్టిన గ్రేటర్ ఆర్టీసీ అధికారులు తాజాగా సోమవారం మెహిదీపట్నం – కందవాడ విలేజ్ (నెం.592) రూట్‌లో మరో కొత్త బస్సు ప్రవేశపెట్టినట్టు గ్రేటర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నానల్ నగర్, లంగర్ హౌజ్, టీకే బ్రిడ్జీ, బండ్లగూడ, అరె మైసమ్మ, గోల్డెన్ ఫామ్స్, ఉస్మాన్ సాగర్, అజీజ్‌నగర్, హిమాయత్‌నగర్, మొయినాబాద్, కేతిరెడ్డిపల్లి మీదుగా గమ్యస్థానాన్ని చేరుకుంటుంది. మెహిదీపట్నం నుంచి మొదటి బస్సు ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది. కందవాడ నుంచి మొదటి బస్సు 9:25 గంటలకు ప్రారంభం కానుంది. ఇలా అనేక సుదూర రూట్లలో ఆర్టీసీ బస్సు సేవలను ప్రవేశపెడుతుంది. అంతే కాదు మరో నాలుగు రూట్లల్లో బస్సులను ప్రవేశపెట్టడంపై అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని డైరెక్ట్ కనెక్టివిటీని పెంచేందుకు ఆర్టీసీ అధికారులు రూట్ స్టడీ నిర్వహిస్తున్నారు. వివిధ రూట్లలో ఎంత మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారో వివరాలు ఆరా తీస్తున్నారు. వాటి ఆధారంగా పలు మార్గాల్లో బస్సులను ప్రవేశపెడుతున్నారు. ఇప్పటికే ఘట్‌కేసర్ టూ కొండాపూర్, పటాన్ చెరు – దిల్‌షుక్‌నగర్, ఆరాంఘర్ – కొండాపూర్, ఈసీఐఎల్ – మెహిదీపట్నం రూట్లలో బస్సులను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.

ఖుషీ..ఖుషీగా

వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో సోమవారం పీవీ మార్గ్ (నెక్లెస్ రోడ్డు)పై ఆహ్లాదకరమైన వాతావరణంలో పచ్చటి చెట్ల మధ్యన.. పలువురు కుటుంబ సమేతంగా ఆడుతూ పాడుతూ సరదాగా గడిపారు. పలువురు యువతులు శునకాలతో వాకింగ్ చేస్తూ కనిపించారు. అదేవిధంగా ఓఆర్ఆర్ రోడ్డుపై ఏర్పాటు చేసిన రూఫ్‌టాప్ సోలార్ కింద సైక్లింగ్ ట్రాక్‌పై సాయంత్రం జాలీగా యువతీ యువకులు వాకింగ్ చేశారు.

రాఘవేంద్రస్వామి మఠంలో చాతుర్మాస దీక్ష

కాచిగూడ,జూలై 29: ఉడిపిలోని పలిమారు మఠానికి చెందిన విద్యాధీశతీర్థస్వామి చాతుర్మాస దీక్ష 50 రోజుల పాటు బర్కత్‌పుర లింగంపల్లిలోని రాఘవేంద్రస్వామి మఠంలో కొనసాగుతుందని రాఘవేంద్రస్వామి మఠం నిర్వాహకులు తెలిపారు. దీక్ష చేయడానికి నగరానికి చేరుకున్న విద్యాధీశతీర్థస్వామికి రాఘవేంద్రస్వామి మఠం వరకు భజనలు, కోలాటాలు, నృత్యాలతో వివిధ మఠాలకు చెందిన స్వామీజీలు, భక్తులు సోమవారం సాయంత్రం శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు శ్రీ మధ్వాచార్యులు పూజించిన శ్రీరామ సీత, లక్ష్మణుల విగ్రహాలకు పీఠ పూజలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. సెప్టెంబర్ 18 వరకు చాతుర్మాస దీక్ష కొనసాగుతుందన్నారు. దీక్షలో పాల్గొనే వందలాది మంది భక్తులకు నిత్యాన్నదానం ఉంటుందని తెలిపారు. సమాజంలో పెరిగిన అహింసా, శత్రుత్వం, అక్రమాలు,అసత్యాలను రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని విద్యాధీశతీర్థస్వామి సూచించినట్లు వారు పేర్కొన్నారు.